ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా కృషి చేయాలి

- కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ టౌన్: మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 8 : లోక్‌సభ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా సెక్టార్ అధికారులు, ఎన్నికల సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో నియమించిన సెక్టార్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైనదని అన్నారు. సెక్టార్ అధికారులు తమకు అందించిన హ్యాండ్ బుక్‌లో పొందుపరిచిన ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, పోలింగ్ కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలింగ్ ముందు రోజు సిబ్బందిని సురక్షితంగా తరలించాలని, ఓటింగ్ ప్రారంభానికి ముందే మాక్ పోలింగ్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి 2 గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని సహాయ ఎన్నికల అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో ఏదైనా సమస్య తలెత్తినట్లయితే సంబంధిత అధికారుల సమన్వయంతో తమ వద్ద అదనంగా ఉన్న బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను వినియోగించి సమస్యను తక్షణమే పరిష్కరించి పోలింగ్ ప్రక్రియ కొనసాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లు, ఇతర వివరాలపై నివేదిక అందించాలని ఆదేశించారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణు, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మండల అధికారులు లోకేశ్వర్‌రావు, కాసబోయిన సురేశ్, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, మాస్టర్ ట్రైనర్లు, తహసీల్దార్లు, సెక్టార్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

నిరంతర తాగునీటి సరఫరాకు చర్యలు

తిర్యాణి, ఏప్రిల్ 8 : వేసవికాలం దృష్ట్యా జూన్ వరకు నిరంతరాయంగా తాగునీరు అందించే విధంగా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, పంచాయతీ అధికారి సుదర్శన్ గౌడ్, అధికారులతో కలిసి ఉపాధి హామీ పనుల నిర్వహణ, తాగునీటి సరఫరా, వడదెబ్బ నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. అంత కుముందు మొర్రిగూడ గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. తిర్యాణి నుంచి త్రీంఇక్లైయిన్ వరకు దెబ్బతిన్న రోడ్డును బాగు చేయించాలని ఆటో యూనియన్ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. అలాగే మండల కేంద్రంలోని ఆర్ఐ, ఏఎన్ఎం (సబ్‌సెంటర్) భవనాలను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక గిరిజన మహిళలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం రెండు, మూడేళ్ల క్రితం లబ్ధిదారులకు మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతి జరిగిందని, సుమారు 7లక్షల వరకు మంజూరైన నిధులు లబ్ధిదారులకు ఇవ్వకుండా కాంట్రాక్టర్ కాజేశాడని తెలిపారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి లబ్ధిదారులకు డబ్బులు వచ్చేల చర్యలు చేపట్టాలని మాజీ ఉపసర్పంచ్ లచ్చయ్య కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో సురేందర్, తహసీల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో మల్లేశ్, ఎంపీవో సుధాకర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

పెంచికల్ పేట్, ఏప్రిల్ 8: మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఉగాది నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్సీ, సిర్పూర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి దండే విఠల్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త నౌనురి శ్రీనివాస్ నివాసంలో ప్రధాన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. నేడు ప్రారంభించనున్న పార్టీ కార్యాలయానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నౌనురి శ్రీనివాస్, రాచకొండ కృష్ణ, రామగోని శంకర్ గౌడ్, బిట్టు శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, యువకులు పాల్గొన్నారు.

పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

దహెగాం, ఏప్రిల్ 8 : ప్రతి పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో రాజేందర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు, సభ్యులు, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల పునఃప్రారంభానికి ముందుగానే పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు అనసూయ, ఎంఎన్‌వో శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్, ఏఈ ఆత్మారాం, ఏపీఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నీటి సమస్య కోసం కంట్రోల్ రూం ఏర్పాటు

చెన్నూర్, ఏప్రిల్ 8 : చెన్నూర్‌లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ గంగాధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో తాగునీటి సమస్య ఉంటే వెంటనే మున్సిపల్ ఏఈ సాయికిరణ్ 9121151763, సిబ్బంది పూర్ణచందర్ 9542669991, షేక్‌మతిన్ 9666600446, సోహేల్ అహ్మద్ 8074481388 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 8: వేసవిలో తాగునీటి ఇబ్బందులపై కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు నస్పూర్ మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాలో ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే హెల్ప్‌లైన్ నంబర్లు 9553331187 (ప్రశాంత్), 9550357732 (హబీబ్)కు ఫోన్ చేయాలని కోరారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

చలివేంద్రాలు ప్రారంభం

వేమనపల్లి, ఏప్రిల్ 8 : మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో, నీల్వాయి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను సోమవారం ప్రత్యేకాధికారి ఉదయ్, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో బాపురావు ప్రారంభించారు. అనంతరం నీల్వాయి గ్రామంలోని నీటి ట్యాంకులు, చేతిపంపులను పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి ఉదయ్ తాగునీటి సమస్యపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, ఉపాధి కూలీలకు వంద రోజులు పనులు కల్పించాలని అధికారులకు సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ కమల్‌సింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేశ్, వెటర్నరీ వైద్యురాలు అరుణ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా రాజ్ కుమార్

భీమారం, ఏప్రిల్ 8 : చెన్నూర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా భీమారంకు చెందిన కలగూర రాజ్ కుమార్‌ను సోమవారం ఎన్నుకున్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించగా ఎన్నికల అధికారి కుమ్రం కార్తీక్ ప్రకటన విడుదల చేశారు. రాజ్ కుమార్ ఎన్నిక కావడంతో ప్రముఖులు, ప్రజలు, కుటుంబ సభ్యులు ఆయనను అభినందించారు.

శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

కాగజ్‌నగర్, ఏప్రిల్ 8 : కాగజ్‌నగర్‌లోని డీఆర్‌సీ కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అదిరోహించాలని జిల్లా విద్యాధికారి పార్థి అశోక్ అన్నారు. కాగజ్‌నగర్‌లోని డీఆర్‌సీ కేంద్రంలో కొనసాగుతున్న శిక్షణ తరగతులను సోమవారం ఆయన సందర్శించారు. విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు పాలిటెక్నిక్ (ఇంజినీరింగ్, అగ్రికల్చర్), తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్, మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్, ఇతరాత్ర రెసిడెన్షియల్స్‌లో ప్రవేశం పొందే విధంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ కటుకం మధుకర్, కో కన్వీనర్ భిక్షపతి, విషయ నిపుణులు దుర్గం మోహన్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నీలయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ దండే విఠల్

బెజ్జూర్, ఏప్రిల్ 8: నాగల్వాయి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సెండె నీలయ్య రెండు రోజుల క్రితం మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ పరామర్శించారు. నీలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జడ్పీటీసీ పంద్రం పుష్పలత, నాయకులు సోయం చిన్నయ్య, సామల రాజన్న, నందయ్య, నికాడి లక్ష్మీనారాయణ, తేలి రాజేశ్, మేర్గు రమేశ్, మేర్గు మహేశ్, శంకర్, రమేశ్, సుధాకర్ ఉన్నారు.

పశువుల కోసం నీటి తొట్టెలు ఏర్పాటు

చెన్నూర్, ఏప్రిల్ 8 : చెన్నూర్‌లోని పశువుల సంతలో మున్సిపాలిటీ వారు పశువులకు తాగునీటి వసతి కల్పించేందుకు నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. పట్టణంలో ప్రతి సోమవారం జరిగే పశువుల సంతకు దూరప్రాంతాల నుంచి వందల సంఖ్యలో పశువులను యజమానులు తీసుకువస్తారు. వేసవికాలంలో సంతకు వచ్చే పశువులకు తాగునీటి వసతి కల్పించేందుకు నీటితొట్టెలను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ గంగాధర్ తెలిపారు.

జైపూర్‌కు చేరుకున్న బీసీ ప్రజాచైతన్య యాత్ర

జైపూర్, ఏప్రిల్ 8: చట్టసభల్లో బీసీల వాటకోసం బీసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాచైతన్యయాత్ర సోమవారం జైపూర్‌కు చేరుకుంది. 'బీసీ మేలుకో రాజ్యం ఏలుకో' అన్న నినాదంతో మండలాలు గ్రామాలను కలుపుకొని పాదయాత్ర చేపట్టారు. జైపూర్ మండలాధ్యక్షుడు వేముల మల్లేశ్ ఆధ్వర్యంలో చైతన్యయాత్ర జైపూర్ మీదుగా సాగింది. 60 శాతం ఉన్న బీసీలకు చట్టసభల్లో అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ జిల్లా కన్వీనర్ ఒడ్డెపల్లి మనోహర్, పద్మశాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెలిమెల అంజయ్య, నాయకులు నీరటి రాజన్న, డాక్టర్ శంకర్, ఇప్పలపల్లి రాజు, దుస్స భాస్కర్, శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టే పార్టీకే మద్దతు

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 8 : పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించే పార్టీకే వచ్చే ఎన్నికల్లో మద్దతు తెలుపుతామని బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు వెంకన్న, నాయకులు శ్రీనివాస్, రమేశ్, నరేందర్ పాల్గొన్నారు.

సర్వే చేసిన అధికారులు

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 8 : మంచిర్యాల ఐబీలోని ఆర్‌అండ్‌బీ స్థలాన్ని సోమవారం ఎమ్మెల్యే పీఎస్ఆర్ సమక్షంలో ఎస్ఎస్ఐపీసీఎల్ సీనియర్ ఇంజినీర్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో అధికారుల బృందం సర్వే చేశారు. సమీకృత మార్కెట్ స్థలంలో మోడ్రన్ ఎంసీహెచ్ నిర్మించేందుకు ఆర్డీవో, రహదారులు భవనాల శాఖ, గెస్ట్ హౌజ్‌ను మరో చోటకు తరలించేందుకు అడుగులు పడుతున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎంసీహెచ్ నిర్మించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే పీఎస్ఆర్ పేర్కొన్నారు.

వాహనాల తనిఖీ

బెజ్జూర్, ఏప్రిల్ 8 : మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద ఏఎస్ఐ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం వాహనాలు తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు లేని వారికి జరిమానా విధించారు.

గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

సర్టిఫికెట్లతో విద్యార్థులు

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 8 : పట్టణంలోని లక్ష్మీనగర్ శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఒకటో తరగతిలోకి, ఐదో తరగతి విద్యార్థులు ఆరో తరగతిలోకి రావడంతో విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఆయూబ్, కోఆర్డినేటర్ జయశ్రీ, రోజారాణి, కాన్వొకేషన్ సర్టిఫికెట్లతో సత్కరించారు. విద్యార్థులను చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, ఏజీఎం రాజు అభినందించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఇన్‌చార్జి ఆసియా, ప్రీ ప్రైమరీ, ప్రైమరీ ఇన్‌చార్జి కృష్ణవేణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో ఫెన్సింగ్ తొలగించాలి

పెంచికల్ పేట్, ఏప్రిల్ 8: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు గల ప్రభుత్వ స్థలంలో ఆదివారం నలుగురు వ్యక్తులు కబ్జా చేశారు. సోమవారం కబ్జా స్థలాన్ని తహసీల్దార్ వెంకటేశ్వరరావు అధికారులతో కలిసి పరిశీలించారు. వెంటనే కబ్జా చేసిన ప్రభుత్వ స్థలంలో ఫెన్సింగ్ తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. లేనిచో అధికారకంగా జేసీబీ ద్వారా తొలగించి కబ్జాదారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట ఎంపీవో గంగాసింగ్, ఆర్ఐ గోపాల్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పాఠశాలల నిర్వహణ బాధ్యత కమిటీలదే

కౌటాల, ఏప్రిల్ 8: పాఠశాలల నిర్వహణ బాధ్యత కమిటీలదే అని జిల్లా కో ఆర్డినేటర్ భరత్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధి బాధ్యత కమిటీలకే ఉందన్నారు. కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో రామకృష్ణ, డీపీఎం అన్నాజీ, ఎంపీడీవో నస్రుల్ల ఖాన్, ఎంఈవో సోమయ్య, ఏపీఎం ముక్తేశ్వర్, ఏఈ ప్రవీణ్, కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మంతు, నానాజీ, నారాయణ సింగ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

జన్నారం, ఏప్రిల్ 8 :గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. సోమవారం లింగయ్యపల్లె గ్రామ పంచాయతీని తనిఖీ చేసి ఆయన మాట్లాడారు. అంతకముందు కార్యాలయంలోని రికార్డులు పరిశీలించారు సక్రమంగా పనులు చేయని పంచాయతీ కార్మికులను తొలగించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీవో సింగిడి రమేశ్, కార్యదర్శి ప్రసాద్ ఉన్నారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

తాండూర్, ఏప్రిల్ 8 : ఉపాధి హామీ కూలీలు ఎండతీవ్రత ఉన్నందున తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. సోమవారం తాండూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కర్షలఘట్టంలో ఉపాధి హామీ కూలీలకు నూతనంగా పనులు కల్పించి ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జైపూర్ మండలంలో పార్టీ పటిష్టం

నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జైపూర్, ఏప్రిల్ 8: జైపూర్ మండలంలో పార్టీ పటిష్టంగా ఉందని, మధ్యలో వచ్చిన వారే పార్టీ నుంచి వెళ్లిపోయారని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పెద్దపల్లి రమేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి పనులు చేపట్టలేదని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులకు మళ్లీ ప్రారంభోత్సవాలు చేశారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నియోజకవర్గానికి కోట్ల రూపాయలు తీసుకువచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇతర పార్టీల వారిని చేర్చుకోవాలనే ఆలోచన తప్పా అభివృద్ధిపై ద్యాస లేదని తెలిపారు. జైపూర్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారని ప్రచారం చేస్తున్నారు, కాని వారు మధ్యలో వచ్చి మధ్యలో వెళ్లినవారేనన్నారు. పార్టీకి ముఖ్య అనుచరులు బీఆర్ఎస్, బాల్క సుమన్‌వైపే ఉన్నారన్నారు. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు సమ్మయ్య, మేడి తిరుపతి, టేకుమట్ల ఎంపీటీసీ రవి, తిరుపతిగౌడ్, సోషల్ మీడియా నాయకులు దూట రాజశేఖర్, శివతో పాటు వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ సభ్యత్వ నమోదు

రెబ్బెన, ఏప్రిల్ 8: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సీహెచ్‌పీలో సోమవారం టీబీజీకేఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్లాజు శ్రీనివాసరావు పేర్కొన్నారు. పలువురు టీబీజీకేఎస్ కార్యకర్తలకు సభ్యత్వ నమోదు రసీదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులకు అనేక హక్కులు సాధించి పెట్టడం జరిగిందని, ముఖ్యంగా వారసత్వ ఉద్యోగాలు తెచ్చిన ఘనత టీబీజీకేఎస్ దే అన్నారు. కార్మికుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న టీబీజీకేఎస్ యూనియన్ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ నెల 24వ తేదీన గోదావరిఖని లో జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అ సమావేశంలో కేంద్ర కార్యవర్గం ఎన్నుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి మెరుగు రమేశ్, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శులు మర్రి సమ్మయ్య, అర్జయ్య, టీబీజీకేఎస్ నాయకులు మాంతు సమ్మయ్య, అల వేణి సంపత్, వంగ మహేందర్, వరలక్ష్మి, శ్రీనివాస్, మురళీకృష్ణ, కవిత, సాగర్, శ్రీనివాస్, అజాజ్ పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ సభ్యత్వ నమోదు రసీదు అందజేస్తున్న బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్లాజు శ్రీనివాసరావు

పన్ను వసూళ్లు చేసిన సిబ్బందికి అభినందన

మున్సిపల్ సిబ్బందిని అభినందిస్తున్న చైర్మన్, కౌన్సిలర్లు

మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 8 : మంచిర్యాల మున్సిపాలిటీలో ఆస్తిపన్ను వసూళ్లలో చొరవ చూపించిన మున్సిపల్ అధికారులు, సిబ్బందిని సోమవారం మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, పలువురు కౌన్సిలర్లు అభినందించారు. వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఉప్పలయ్య మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ బాధ్యతగా విధిగా పన్నులు చెల్లించాలని కోరారు. 2023-24 సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను చివరి రెండు నెలలలో రూ.10కోట్లకు పైబడి వసూలు చేయడం లక్ష్యంగా ఉండగా స్వల్ప అవాంతరాలు ఎదురైనా కష్టపడి పని చేసి 69 శాతం పన్నులు వసూలు చేయడం అభినందించదగిన విషయమని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బానేశ్, మాజిద్, నాయకులు రాంచందర్, శేఖర్, ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నాప్ చేసి నగదు అపహరించిన కేసులో వ్యక్తి అరెస్ట్

మంచిర్యాల ఏసీపీ, ఏప్రిల్ 8: మంచిర్యాలకు చెందిన ఓ వ్యక్తిని కిడ్నాప్ చేసి నగదు అపహరించిన కేసులో వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల ఏసీపీ రత్నపురం ప్రకాశ్ తెలిపారు. సోమవారం ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. రాంనగర్‌కు చెందిన సింగరేణి రిటైర్ట్ కార్మికుడు బొప్పు మల్లేశ్ ఆదివారం లక్షెట్టిపేట మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన తన మనువడి పెండ్లి రిసెప్షన్‌కు హాజరై తిరిగి మంచిర్యాలకు బస్‌లో రాత్రి 10.30 ప్రాంతంలో బైపాస్ రోడ్డు వద్ద దిగి ఇంటికి వెళ్లేందుకు ఆటో కోసం ఎదురు చూస్తున్నాడు. ఒక ఆటోలో కన్నెపల్లి మండలం తాళ్ల రెబ్బన గ్రామానికి చెందిన చెన్నూరి రవి, దారంగుల రాజు వచ్చి మీ అబ్బాయి మాకు తెలుసు మీ ఇంటిదగ్గర దింపుతామని చెప్పి ఆటోలో ఎక్కించుకున్నారు. తన ఇంటి వైపు కాకుండా పాతమంచిర్యాల వైపు తీసుకెళ్తుండగా డ్రైవర్‌ను ప్రశ్నించారు. ఆటోలో ఉన్న మరో వ్యక్తిని దింపేసి తర్వాత మిమ్మల్ని ఇంటి దగ్గర దింపుతానని చెప్పారు. అనంతరం రంగపేట పోలాల వద్దకు తీసుకెళ్లి ఆటోలో ఉన్న వ్యక్తి కత్తితో బెదిరించి రూ.4 వేల నగదు, చేతి గడియారంను తీసుకొని తనను అక్కడే వదిలేసి పారిపోయినట్లు ఫిర్యాదు ఇచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల కోసం గాలించగా సోమవారం రైల్వే స్టేషన్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటోను గుర్తించి అందులో ఉన్న వ్యక్తి చెన్నూర్ రవిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుంచి ఆటో, రూ.2వేల నగదు, కత్తిని స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. మరో వ్యక్తి దారంగుల రాజు పరారీలో ఉన్నాడు.

నగదు పట్టివేత

వాంకిడి,ఏప్రిల్ 8 : మండలంలోని ఇందాని ఎక్స్ రోడ్డు వద్ద సోమవారం సాయంత్రం పోలీసులు నిర్వహించిన వాహనాలు తనిఖీ చేస్తుండగా సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.69 వేలు నగదును పట్టుకున్నట్లు ఎస్ఐ సాగర్ తెలిపారు. మహారాష్ట్రలోని జీవితికి చెందిన శేవలే చంద్రకాంత్ బులేరో పిక్‌అప్ వాహనంలో ఆసిఫాబాద్ వైపు నుంచి మహారాష్ట్ర జివితి వెళ్తుండగా అతని వద్ద నుంచి రూ.69 వేలు పట్టుకున్నామన్నారు. సరైన ఆధారాలు లేని కారణంగా నగదును సీజ్ చేసి ఎస్ఎస్‌టీ టీంకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ తనిఖీల్లో రిజర్వుడ్ ఇన్‌స్పెక్టర్ పెద్దయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లంబడిహెట్టిలో కార్డన్ సెర్చ్

చింతలమానేపల్లి, ఏప్రిల్ 8 : లంబడి హెట్టి, గుప్పగూడ గ్రామాల్లో సీఐ సాధిక్ పాషా ఆధ్వర్యంలో సోమవారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి తనిఖీలు చేశారు. విక్రయానికి సిద్ధంగా ఉన్న గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారు చేస్తున్న లంబడిహెట్టి , గుప్పగూడ గ్రామాలకు చెందిన లావుడ్య తిరుపతి, దరవత్ జగ్యా నాయక్, అజ్మీర శివరాం, లావుడ్య బాలు, భూక్యా తిరుపతిపై కేసు నమోదు చేసి గుడుంబా తయారికి వినియోగించే బెల్లంపానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సీఐ సాధిక్‌పాషా, ఎస్ఐ నరేశ